★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

**CHRISTAVANAADU**
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 10 ఎడిటర్ : వై.కనకరాజు 2013 ఫిబ్రవరి 1-15 పేజీలు : 8 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు


వాస్తును నమ్మడం వెనుకబాటుతనం
- టివి 9



వాక్యంలో ఉన్న సత్యాన్ని గ్రహిస్తే...
అయస్కాంతం ఇనుమును ఆకర్షించినట్లు నీవు
ఆశీర్వాదాలన్నీ ఆకర్షించగలవు.
- సామ్యూల్ ఆర్.పట్టా, హైద్రాబాద్

'కల' నిద్రలో వచ్చేది.. 'కళ' నిద్రను లేపేది
- కోటశ్రీనివాసరావు
(కృష్ణం వందే జగద్గురు సినిమాలో)






**★ ఆయన ఇశ్రాయేలులో తన్ను తాను 'మహిమోన్నతుని' గా కనబరుచుకొనును.**

నేడు లోకాన క్రైస్తవులుగా పిలువబడు వారందరని గూర్చి పరిశుద్ధగ్రంథమైన బైబిలు ఇస్తున్న సాక్ష్యం... దేవుని ఇశ్రాయేలు వారని, క్రీస్తును బట్టి క్రైస్తవులందరిని గూర్చి కొత్త నిబంధన గ్రంథంలో దేవుని 'ఇశ్రాయేలీయులుగా' వ్రాయబడింది. వారందరిలో ప్రభువైన యేసుక్రీస్తే 'మహిమోన్నతుని'గా పై లేఖనం సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనందరం ఆయునను 'మహిమోన్నతుని'గా కీర్తించుట, ప్రకటించుట చేస్తున్నాం. ఒకవిధంగా యేసును గూర్చి ఆలోచిస్తే ఆయన సర్వలోకంలో 'మహిమో న్నతుని'గా అగుపిస్తారు. అదెట్లు? అన్న ప్రశ్నకు 'క్రీస్తుశకమే' జవాబు. ఆ విధంగా తన పేరును బట్టి చరిత్రను వ్రాయునట్లు చేసుకున్న విధానం 'మహిమోన్నతం'..అది చరిత్రకాధారం.

*2లో*

లోకోక్తి : బహిరంగంగా కనబడే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంకల వ్యక్తులే జాతికి ఎక్కువ ప్రమాదం. - సర్వేపల్లి రాధాకృష్ణ




NORTH EAST WEST SOUTH

## సహకార ఎన్నికల్లో కాంగ్రెస్ ముందంజ!



రాష్ట్రంలో పరిస్థితులెంతగా విమర్శింపబడుతున్నా సహకార ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. తెదేపా పంజుకుంది. ఏ ఎన్నికైనా స్వీప్ చేస్తామన్న వైయస్సార్‌సిపి జోరు తగ్గింది. ఇది కిరణ్ సర్కారుకు లభించిన విజయమే అంటున్నారు. కాంగ్రెస్‌వారు పార్టీలో ఉండాలా లేక వీడాలా అన్న డోలాయమానంలోనున్న కొందరి నాయకులను ఈ ఎన్నికలు ఆలోచింపజేస్తాయంటున్నారు విశ్లేషకులు. ఈ విజయంపై ప్రతిపక్ష పార్టీలు తలోమాట అంటున్నా లోలోపల వారికి గుబులు లేకపోలేదనీ అంటున్నారు. పరిస్థితులు ఆ విషయాన్ని సుస్పష్టం చేస్తున్నాయంటున్నారు. ఇదిలాగే సాగితే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఢోకా ఉండదనీ అంటున్నారు. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి ఈ విజయాన్ని మరెంతగా వాడుకుంటూ ముందుకెళ్లనున్నారో చూడాల్సిందే!



బ్రదర్ అనిల్ మతబోధకుడు. కోట్లాది రూపాయల ఆస్తులకు అధిపతి ఆయనది అవినీతి సంపాదనే కాకుంటే తనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పాలి. పరిశుద్ధతలేని బ్రదర్ అనిల్ పరిశుద్ధుడైన యేసు ప్రభువును గురించి ఏం చెబుతాడు అంటూ బిజేపి, తెదేపా, కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. వారేగాక రాష్ట్ర వ్యాప్తంగా అనేక క్రైస్తవ నాయకుల్లోను అవే విషయాలు చర్చలకు దారితీస్తున్నాయి. ఓ క్రైస్తవునిగా బ్రదర్ అనిల్ దీనిపై తక్షణం స్పందించి వివరణ ఇవ్వాలి. ఆ తర్వాతే క్రీస్తుకు తానో నమ్మకమైన సేవకుడని నిరూపించుకోవాలని ఈ విషయాలు వింటున్న పలువురు 'విశ్వాసులు' కోరుతున్నారు.

## ఆధార్... గుర్తింపు కార్డు కాదు.. అది ఒక సంఖ్య మాత్రమే!

'ఆధార్'... గుర్తింపు కార్డు కాదని, ఒక సంఖ్య మాత్రమేనని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లూవాలియా తెలిపారు. "నిజానికి ఆధార్.. ఒక సంఖ్య మాత్రమే. ఆ సంఖ్యకు సంబంధించిన బయోమెట్రిక్ రికార్డును భద్రపరుస్తాం. ఆధార్ సంఖ్య కార్డు రూపంలో వస్తోంది. అయినా అది గుర్తింపు కార్డు కాదు" అని ఆయన పేర్కొన్నారు. ఆధార్.. ఒక సంఖ్యా లేక గుర్తింపు కార్డా అన్న దానిపై వివాదం ఉంది. కేంద్ర కేబినెట్ మంత్రులు కొందరు దీన్ని లేవనెత్తారు. ఈ అంశాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఒక మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనిపై అహ్లూవాలియా వివరణ ఇస్తూ.. కార్డు అవసరం లేదని, సంఖ్యను గుర్తుపెట్టుకుంటే చాలన్నారు. ఏదైన ఒక కార్డును తప్పనిసరిచేస్తూ జారీ చేస్తే అది వేధింపులకు ఆస్కారమిస్తుందన్న ఆందోళన ఉందని చెప్పారు. దీంతో ఈ అంశంపై పరిశీలనకు మంత్రుల బృందం ఏర్పాటైందని తెలిపారు. హోం శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న జాతీయ బహుళ ప్రయోజన గుర్తింపు కార్డు (ఎన్ఎంఐసీ) కోణంలో దీన్ని పరిశీలన జరుపుతుందని వివరించారు.

ప్రతి సభలో.. బ్రదర్ సునీల్ కుమార్!
అవునా? కాదా? 2
లెక్కప్పగించాలి! 3
నిత్యం విజయం సాధించాలంటే..?
ఆధ్యాత్మిక స్వస్థత పండుగలు
విశ్వాసులు ఎదిగేదెప్పుడు? 4
పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు
కల్వరి టెంపుల్ యూత్ ఫెస్టివల్
తెలుసుకుందాం! 5
భస్మ బుధవారం
బయల్పడిన రాజైన హేరోదు సమాధి
ఫిబ్రవరి... నాడు 6
వీరూ దుర్బోధకులేనా... పరిచర్యా
మోసకరమేనా?! 7
అధికారముల పిచ్చిలో క్రైస్తవులు!
ప్రపంచ ప్రార్థనా దినం
నాయకులెట్లవగలరు?
అభిషేక, స్వస్థత సువార్త సభలు 8
1st Graduation Exercises of Master Class

## షర్మిల యాత్ర ప్రారంభం!



చికిత్సానంతరం షర్మిల పాదయాత్రను ప్రారంభించారు. ఎక్కడాగిందో అక్కడినుంచే ప్రారంభించారు. అధికార, ప్రతిపక్షాలపై వాగ్బాణాలను సందిస్తూ విమర్శలకు తగ్గ జవాబులిస్తూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు. చికిత్సపై లేచిన దుమారాన్ని తన వాగ్ధాటితో ఖండిస్తూ చాలెంజ్ చేసారు. ఈ యాత్ర రాబోయే ఎన్నికల వరకు సాగుతుందనే వైయస్సార్‌సిపి వారు చెబుతున్నారు. జరగబోయేది కాలమే నిర్ణయిస్తుందన్న భావన వారిని అభిమానించే క్రైస్తవ నాయకులు, విశ్వాసులు కలిగున్నారు. అందుకనుకూలంగానే ప్రార్థనలూ జరుపుతున్నామంటున్నారు వారు.




## కేన్సర్ నిర్ధరించే జీవ విద్యుత్తు సంకేతం!


**కే**న్సర్‌ను ముందుగానే నిర్ధరించగల ఓ ప్రత్యేక 'జీవ విద్యుత్తు సంకేతాన్ని' అమెరికాలో టఫ్ట్స్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు పసిగట్టారు. ఈ సంకేతంతో భవిష్యత్తులో కణితిగా మారగల కణాలను గుర్తించడమే కాదు.. అవి ప్రమాదకరంగా మారకుండా అడ్డుకోవచ్చని వివరిస్తున్నారు. కణాల ఎదుగుదల, పెరుగుదల క్రమాన్ని నియంత్రించే ప్రక్రియలో భాగంగా శరీరంలో పలు జీవ విద్యుత్తు సంకేతాలు (బయో ఎలక్ట్రిక్ సిగ్నల్స్) ఉత్పన్నమవుతాయి. వీటిలో కేన్సర్‌ను పట్టిచ్చే సంకేతాన్ని పసిగట్టడమే శాస్త్రవేత్తల తాజా విజయం. జెనోపస్ లేవిస్ కప్ప గుడ్డుపై చేసిన ప్రయోగాల ద్వారా ఈ విషయం తేల్చారు. మానవ కేన్సర్ జన్యువులను (ఆన్కో-జీన్స్)ను సందేశ ఆర్ఎన్ఏ (మెసెంజర్ ఆర్ఎన్ఏ)పై సంకేతకరించి దాన్ని కప్ప గుడ్డులో ఇంజెక్ట్ చేశారు. ఆగుడ్డులో లుకేమియా, ఊపిరితిత్తుల కేన్సర్, మెలనోమా వంటి కేన్సర్ కణతుల్లాంటివి పుట్టాయి. వాటిని బయోవిద్యుత్తును పసిగట్టగల పరికరాలతో పరిశీలించినప్పుడు ఈ కేన్సర్ కణాలు.. తమ పక్కనున్న వాటికంటే విభిన్నమైన... ప్రత్యేకమైన సంకేతాలను పంపాయట. ఆ సంకేతాలను గుర్తించి విశ్లేషించడం ద్వారా భవిష్యత్తులో కణితిగా మారనున్న కణాల 'విద్యుత్తు' కదలికలూ తెలుసుకున్నామని చెబుతున్నారు. విద్యుత్తు సంకేతాన్ని (ఎలక్ట్రిక్ కోడ్) మార్చడం ద్వారా కణాలలో కేన్సర్ కారకవృద్ధిని అడ్డుకోగలిగామని అంటున్నారు.

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము**

## చెత్తరాతలతోను, దుర్బోధలతోను క్రైస్తవ్యాన్ని కలుషితం చేస్తున్న...

# 'ఎవర్నీ' విడువం... వదలం!

❑ **వాక్య సారాంశపు సంగతులను ఆలవోకగా రాష్ట్రాలు దాటి చాటించే స్థితిని 'క్రైస్తవనాడు' పేపరుకిచ్చిన 'దేవునికి స్తోత్రము'.**




*(మొదటిపేజీ తరువాయి...)*

ఆలోచించు వారెవరికైనా ఆశ్చర్యకరం. బైబిలు చరిత్రలో ఆధారాలు గల గ్రంథంగా గుర్తించబడింది. అట్టి బైబిలు ప్రభువును 'మహిమోన్నతుని'గా ఇస్తున్న సాక్ష్యాలు కోకొల్లలు. ఆయన కార్యాలను గూర్చి వ్రాయుటకు భూలోకమైన చాలదంటుంది బైబిలు. ఇది అక్షర సత్యమని ఎరుగని క్రైస్తవులుందురా? ఉండరు. కాబట్టి ఆయనను గూర్చి సంపూర్ణంగా 'బైబిలు ప్రకారం' ఎరుగుటకు ఇష్టపడువారే తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చగలరనే బైబిలుమాట నూటికి నూరుపాళ్ళూ అనుసరణీయమే. అలాంటివారికి మాత్రమే ఆయనను గూర్చి విశదమవుతుంది. ఆయన 'మహిమోన్నతత్వం' కనబడి రుజువు పర్చుకొంటుంది. **'ఆయనను గూర్చి నేటి నుంచే చెప్పడం ప్రారంభిస్తే ముగుయుటకు ఈ జీవితం చాలదేమోనని నాకు తోస్తుంది.'** అలా ప్రకటించు వారికి తగు సహాయం ప్రభువు దయచేస్తూనే ఉన్నారు. మనవలన ఆయన మహిమ పర్చబడాలి. ఆ మహిమకంటే ఆయనే ఉన్నతుడని లేఖనాల ప్రకారం ఆయనే కనబర్చుకోగలరు. కావున **'ఎవరైనా ప్రభువును మహిమపరుస్తూతామేదో ఆయనకు కీర్తి తెస్తున్నాం అని భావించరాదు. అట్లు భావించు వారెవరైనా ఉంటే వారు ప్రభువును గూర్చి సమగ్రవగాహన లేనివారేనని మనం సుళువుగా తెలుసుకోవచ్చు.'** అందునుబట్టి లోకంలో ఆయనను ప్రకటిస్తూ ఘనులుగా పిలువబడువారు ఆ ఘనత తమదికాదని ప్రభువుదని తక్షణం తెలుసుకోవాలి. ఆ మహిమను ఘనతను ప్రభువుకే ఆపాదించాలి.

సువార్తను ప్రకటించు వారెవరైనా.. 'వారిని గూర్చి వారు ప్రకటించుకుంటే వినేవారెవ్వరు? వారి కుటుంబస్థులే వారి మాటలను వింటారన్న నమ్మకం కూడా అనేకుల్లో ఉండదని చెప్పొచ్చు. కాబట్టి ప్రకటించువారెవరైనా నేటికి కొన్నివేల సంవత్సరాల క్రితం వ్రాయబడిన లేఖనాలను మనం ప్రకటిస్తున్నామని గుర్తెరగాలి.

ఆ లేఖనాలు ఇప్పటికీ కొత్తగా అనిపిస్తూ మానవ మనసుల్ని శాసిస్తున్నాయని ఎరుగుట మరి ముఖ్యం. ఆనాడు ఉన్న జ్ఞానం వారికెవరు నేర్పారు? వారిచే ఎవరు వ్రాయించారు? ఆలోచించండి!

ఒకప్పుడు లోకంలో గొప్ప జ్ఞానం అన్పించే పుస్తకాలెన్నో తర్వాతి దిన్నాల్లో వెలవెలబోవుట తెలిసిందే! నేడున్న శాస్త్రసాంకేతిక విజ్ఞానమటువంటిది మరి. నేటి మానవ విజ్ఞానంలో ఒకనాడు గొప్ప గ్రంథాలుగా విలసిల్లినవెన్నో నేడు ప్రశ్నార్థకంగా మారుటా చూస్తున్నాం. కొట్టివేయు బడుటా చూస్తున్నాం. కాని బైబిలైతే నేటికీ తన ఉనికిని లోకానికి నిరూపిస్తూనే ఉందని గ్రహించ గలుగుతున్నాం. ఎందుకు బైబిలుకు అంతటి విశిష్టత అని అడిగితే అందున్న లేఖనాలు ఎన్నివేల సంవత్సరాల క్రితంవైననూ నేడున్న విజ్ఞానాన్ని అవి సవాలు చేసేవిగా కన్పించుటే అందుక్కారణం. నేడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనం తెలుసుకున్నవెన్నో ఆనాటిదినాల్లోనే ప్రభువు తనవారితో అలవోకగా మాట్లాడినట్లు మనం బైబిలునందు కొత్త నిబంధనలో చూడగలం. ఆలాగుననే బైబిలు మొదటి భాగమైన పాత నిబంధనలలోనూ చూడగలం మచ్చుకు కొన్ని చూద్దాం.

చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాడని, సూర్యుని వెలుతురు గ్రహించి దానిని భూమిపైకి వెన్నెలలా పంపు అద్దంలాంటి వాడని శాస్త్రం ప్రకటించింది. దాన్ని బట్టి సూర్యుడు ప్రకాశించకపోతే చంద్రుని పని సరి అని తెలుసుకున్నాం..

రాత్రివేళ ప్రకాశంలేని చంద్రుని ఊహించండి! అంతా చీకటే కదా. ఈ విషయమై ప్రభువు ఏమంటున్నారో చూస్తే ఆశ్చర్యవే కలగాలి. ఎందుకంటే ప్రభువు అలా అని నేటికి వేలాది సంవత్సరాలు గడిచాయి. ప్రభువేమన్నారో చూద్దాం...

★ **చీకటి సూర్యుని కమ్మను, చంద్రుడు కాంతి ఇయ్యడు.**

ఆశ్చర్యం! ముమ్మాటికిని పైమాట ఆశ్చర్యకారణమే సుమా! 'ప్రభువైన యేసుక్రీస్తు తానే సృష్టికర్తనని పై లేఖనం ద్వారా చెప్పకనే చెప్పారని గ్రహించాలి. సృష్టించినవారే తాము సృష్టించిన వాటిని గూర్చి చెప్పగలరు. ఇతరులు చెప్పలేరు.' కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును సృష్టికర్తయని మనం భావించుట ముమ్మాటికి ఆశీర్వాదకరవే. ఇంకొకమాట చూద్దాం....

★ **నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగాగాని, నలుపుగాగాని చేయలేవు.**

నిజమే కదా! మానవవిజ్ఞానం ఎన్ని రకాల ఔషధాలు కనిపెట్టినను మన వెంట్రుకలను 'శాశ్వతంగా' నలుపుగాని తెలుపుగాని చేయలేకున్నాయి. ఎన్నో కనిపెట్టిన మనం ఈ మాత్రం కనిపెట్టలేమా అన్పించవచ్చు. కనిపెడతాం అనుమాట క్రైస్తవులు నమ్ముటకు ఆస్కారం లేదు. ఎందుకంటే మనం చేయలేమని ప్రభువు చెప్పారు కాబట్టి. ఆశ్చర్యకర విషయాలతో కూడిన శాస్త్రపరిజ్ఞానం నేడు ఎంత అభివృద్ధి చెందినను ఈ విషయంలో ఏమీచేయలేక చేతులెత్తేసినట్లు చూస్తున్నాం. ఇది కాదనలేని నిజం.శాశ్వతంగా వెంట్రుకలను తెలుపు, నలుపులోకి మార్చలేకున్నాం. ఎందుకంటే అలా మనం మార్చలేమన్న

మాటలు ప్రభువు పలికారు కాబట్టి క్రైస్తవులకంత నమ్మకం. కాబట్టే సృష్టితోబాటు మానవుల్ని కూడా సృజించినవానిగా ఆయనను మనం నమ్ముతున్నాం. శరీరాన్ని చేసిన వానికేగా శరీరతత్వాన్ని గూర్చి తెలిసేదనే వాదనునుబట్టి మానవుల్ని సృష్టించిన సృష్టికర్తగా ప్రభువైన యేసుక్రీస్తును ఘనపర్చుట మనకాశీర్వాదకారణం. ఎందుకంటే ఆయన మాటలు శాశ్వతం.

★ **ఆకాశమును భూమియు గతించునుగాని నామాటలు ఏమాత్రమును గతింపవు**

ప్రియమైన దేవునివారలారా! మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మహిమకరంగా వర్ణించుటకు మనం ఏపాటివారం. ఆయన కృప లేనిదే మనమేమి చేయలేం. బైబిలునందు ఆయన ఎన్ని మహిమలు కనబర్చారో తెలియనివారం కాము. మనం ఆయనగూర్చి చేసిందేమైనా ఉందంటే అది ఆయన మనకోసం చేసిందాంట్లో అణువంతమాత్రమేనని గ్రహించుకుందాం అది మనకు మేలు!

ఆయన తన మహిమను మరెవరికిని ఇచ్చువారుకారు. మహిమా, ఘనతా ప్రభావములు ఆయనకే చెల్లును. మనం నిమిత్తమాత్రులం. ఆయనను గూర్చి లోకాన ప్రకటించుటకు ఆయనచే ఆజ్ఞను పొందిన వారం మాత్రవే. ఆయన జతపనివారం. అనేకులకు పరిచారకులం.


★ **నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.**

ప్రియులారా! ప్రభువుకోసం అది చేస్తున్నాం ఇదిచేస్తున్నాం మనంత గొప్పవారెవరూ లేరు అనుకుంటున్నారేమో! ఆయన తనకు మహిమ రావాలని మనచేత ఆ కార్యాలు చేయిస్తున్నారని గ్రహించుకుందాం. మనకే ఆ మహిమ అనుకుంటే అది అహంభావమే అవుతుంది సుమా! అటువంటివారు ప్రభువుచే మొత్తబడతారని లేఖనం స్పష్టంగా చెప్తుంది. జాగ్రత్తపడండి. మనం ప్రభువు పరిచర్యలో ఆయనచే వాడబడే సాధనాలమని గుర్తించుకుందాం. 'మహిమోన్నతుడైన' ప్రభువుకే మహిమ వచ్చేట్లు మన జీవితాలను మలచుకొందాం. ప్రభువైన యేసుక్రీస్తు మనకటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు, ఉంటారు.

★ **దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి. గనుక 'మనద్వారా' దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి.**

అన్నీ ఆయనవలనే మనలో జరుగుచున్నాయి కాబట్టి వాటితో మనం ఆయన కోసం చేసిందెంత? ఆయన మనయందు నిశ్చయం చేసినంతైనా మనం మన బ్రతుకుకాలంలో చేసి ముగించి ఆశీర్వదింపబడాలి. దేవుడు మనకట్టి సహాయం దయచేయును గాక. ఆమెన్

## ప్రతి సభలో.. బ్రదర్ సునీల్ కుమార్!



విశాఖపట్నం : బ్రదర్ పి.సునీల్ కుమార్ విశాఖలో సియంజెఏసిలో ట్రెజరర్‌గా ఉన్నారు. ఈయన విశాఖలో ప్రముఖులుగా గుర్తించబడుతున్న సేవకులు డా.పి.యేసుపాదం కుమారులు. లవ్ ఎన్ కేర్ సంస్థ అధిపతి. ఈ సంస్థ ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే గాక పరిసర జిల్లాల్లోను పలురకాల సేవా పరిచర్యలు జరిగిస్తోంది. బ్రదర్ పి.సునీల్ కుమార్ పరిచర్యలో ముమ్మరంగా ఉంటూనే సియంజెఏసి సంస్థను బ్రదర్ అనిల్‌పాల్, బ్రదర్ సుధీర్ కుమార్ తదితరులతో స్థాపించారు. తద్వారా రన్ ఫర్ జీసస్ కార్యక్రమమేగాక క్రైస్తవులకు సంబంధించిన అనేక వివాదాలు పరిష్కరించుటకు పూనుకొంటున్నారు. బ్రదర్ పి.సునీల్ కుమార్ తానో హోదాలో సేవలు చేస్తున్నా... తన జీవనశైలిలో మాత్రం దాన్ని కనబర్చక పోవుట ఎంతైనా అభినందించదగిందని వారినెరిగిన కాపర్లెందరో అంటుంటారు. అలాగే ఆయన విశాఖలోను పరిసర ప్రాంతాల్లోను జరిగే ప్రతి సభకు వెళ్లి వాక్యం వింటుంటారు. వాక్యం అయిపోయేంత వరకు ఉంటూ తర్వాతనే వెళ్తారు. ఆయా సభల నిర్వాహకులకు తానొచ్చినట్లు తెలిపేందుకు ఇష్టపడరు. ఒకవేళ వారే చూచి ఆహ్వానిస్తే వేదికపైకెళ్తారు. ఇది ఆయనలోగల తగ్గింపుకు నిదర్శనమని విశాఖ కాపర్లెందరో ఆయన్ను గురించి సాక్ష్యమిస్తుంటారు. వాక్యం వినేందుకు సేవలో ఎంత బిజీగా ఉన్నా ఆయన వచ్చుటను అభినందించువారే ఎక్కువ! అంత సేవా పరిచర్య ఉంటే ఇలాంటి మీటింగులకు వచ్చే వారెందరు? అని ఆయన్ని బట్టి ప్రశ్నించు కాపర్లు, విశ్వాసులూ విశాఖలో ఉన్నారు.

## అవునా? కాదా?

విదేశీసొమ్ములు దండుకునేందుకు, పండగ చేసుకొనేందుకు దొంగలెక్కలు చూపేవారు దౌర్భాగ్యులే గాని క్రైస్తవులు కారు! ఎవరైనా ఈ కోవలో ఉంటే ఇకపైనైనా దేవున్ని, దేశాన్ని మోసగించకండి. మీ తప్పుడు ఫొటోలు లెక్కలతో విదేశీయుల్ని, స్వదేశీయుల్ని, దేశాలను మోసపుచ్చగలరేమో గాని దేవున్ని మోసగించలేరు. అలా మోసగించి ఇప్పటికే ఎందరో తమ బ్రతుకులను చిన్నా భిన్నం చేసుకున్నారు. కుటుంబ సాక్ష్యాలనే గాక కుటుంబీకులనే పోగొట్టుకున్నారు. కొందరైతే నశించేపోయారు. దేవునికి వ్యతిరేకులై శాపగ్రస్తులు కాకండి. దైవసేవయందు ఆసక్తితో ఉండి దేవుని చిత్తానుసారం సేవచేస్తే దేవునియొద్దే కాక దేశస్థుల దగ్గరా మంచి సాక్ష్యమే లభిస్తుంది. అందరూ అంతటా గౌరవిస్తారు. లేకుంటే మీ దగ్గర పనిచేస్తున్న సేవకులే మీ గురించి మంచి సాక్ష్యమివ్వరు. క్రైస్తవేతరులైన పనివారు ఎన్ని సంవత్సరాలు మీ దగ్గర పనిచేసినా వారు క్రీస్తునంగీకరించలేరు. అందుక్కారణం? వేరే చెప్పాలా! మీరే క్రీస్తుకు వారికి మధ్య ఉన్న అడ్డుగోడ ! కాదనగలరా? **– వైకెయార్**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 10 2013 ఫిబ్రవరి 1-15



# లెక్కప్పగించాలి

జాగ్రత్తసుమా!

మనలో అనేకులు దేవుని సేవ చేస్తున్నామంటూ అనేకరకాలుగా తమ జీవనాన్ని వెళ్లదీస్తుంటారు. అయితే వారు చేసేవన్నీ దైవానుకూలమా, కాదా? అని ప్రశ్నించుకొంటూ సరిచేసుకొంటున్నవారు తక్కువగానే కన్పడుతుంటారు. కొందరైతే పరిచర్యంటూ అమాయక క్రైస్తవ ధనవంతుల వద్ద దండుకొంటూ విదేశీయుల్ని సహితం తమబుట్టలో వేసుకొంటూంటారు. ఈ రెండు కోవలకు చెందిన వారెందర్నో మీరూ చూచే ఉంటారు. యథార్థంగా సేవచేసుకొంటూ జీవిస్తున్నవారూ లేకపోలేదు. కాబట్టి విశ్వాసులు ఆయా సేవకులను పరీక్షించాలి. ఎవరికి పడితే వారికి తమ సహాయ సహకారాన్ని గుడ్డిగా అందిచుట తప్పని గ్రహించాలి. మిమ్మల్ని 'లోకంలో' దేవుడు ఆశీర్వదించింది తన పరిచర్యకు సహకరిస్తారనే. ఈ విషయం విశ్వాసులు మరిముఖ్యంగా తెల్సుకోవాలి. అందువల్ల నేటిదినాల్లో విశ్వాసులు బహుజాగ్రత్త కలిగుండాలి. మీ వల్ల సహాయం పొందేవారు సేవలో అనేకులకు మాదిరికరంగా ఉన్నారా లేదాయన్నది ఎప్పటికప్పుడు బేరీజు గమనించాలి. ఆయా సేవకులు దినమంతా ఎలా ఉంటున్నారు? వారి కుటుంబం ఎలా ఉంటోంది? వారి బిడ్డలకు దేవునిలో అనగా వాక్యంలో ఎంత అవగాహనుంది? వారికున్నంతలో ఎదుటివారికి తమ సహకారాన్ని అందిస్తున్నారా? లేదా? మొదలగు అనేక అంశాలు పరీక్షించాలి. ఆ తర్వాతే వారికి మీ సహకారాన్ని అందించాలి. తెల్లవారి లేచినప్పటినుండి గొప్పవారనుకునే వారి ఇండ్లకు తిరుగుతూ వారిని మాత్రమే ఘనపర్చు సేవకులు సేవకులే కారని గ్రహించండి. అట్టి వారు ఎంతసేపూ లోకాశలతోనే బ్రతుకుతుంటారు. వారు నోరు విప్పితే వచ్చే ప్రతిమాటా 'లోకానికి' సంబంధించినదై ఉంటుంది. దేవుని మాట అనగా బైబిలు వారికక్కర్లేదు. అందువల్లే బైబిలును బట్టి వారు మిమ్మల్ని బలపర్చలేరు. కాబట్టి మనందర్ని లెక్క అడిగే దేవుడున్నాడని జాగ్రత్త పడి పరిచర్యలకు సహకరించాలి. ఆ సహకారం సక్రమమైనదైయుండాలి. తద్వారా దేవుని పరిచర్య ఘనంగా జరగాలి. మన సహకారం మన స్థోమతకు 'తగిన' విలువ కలదైయుండాలి. అట్టి సహాయ సహకారాలనే దేవుడు ఇష్టపడతారు. దేవుని ఇష్టాన్ని నెరవేర్చుదాం.ఆయన అందర్నీ లెక్క అడిగే దేవుడని గుర్తుంచుకొని భయభక్తులతో జీవిద్దాం.

★ **కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము.**

( ....ఇది మునుపటిదే ! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C** *Current Account No.* **: 13 96 111 00 00 00 52**
**Andhra Bank,** 1396 - Adarsh Nagar Branch,
Visakha-530 040. **IFSC Code : ANDB0001396**

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

| బైబిల్ | × | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | | శాస్త్రజ్ఞుల మాట |



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

## నిత్యం విజయం సాధించాలంటే..?

దేవుడు చేసిన ఈ సృష్టిలో మనిషి అతి ప్రాముఖ్యమైనవాడు. పరిమాణంలో మనిషికన్నా గొప్పవి ఈ భూమ్మీదున్నా వాటిని మనిషే శాసిస్తున్నాడు. మనిషే ఓ అద్భుతం. తనకు అనుగుణంగా లోకాన్ని, లోకంలో ఉన్న ప్రతీ వస్తువును మార్చుకొనే మేదస్సు మనిషికే సొంతం. దేనికైనా ఎదురెళ్ళే ధైర్యం మనిషి నైజం. జరగదు అనే పనిని ఏనాటికైనా జరిగించి చూపించే నేర్పరి కూడా మనిషే. ఇలా అనేక రకాలుగా ఇంకా ఇంకా వర్ణించుకుంటూ వెళ్లేకంటే.. 'దేవునికి ప్రతిరూపమే మనిషి' అని చెప్పుటే సుళువు. ఎందుకంటే దేవుని వర్ణింపనెంత అశక్యమో మనిషిని గూర్చి వర్ణించడం కూడా అంత అశక్యమే! మనిషి జీవనంలో రోజుకో మార్పు, క్రొత్త క్రొత్త ప్రయోగాలు, అభివృద్ధికి పరుగులు అలా అలా నిత్యనూతనత్వంవైపు మనిషి పయనం సాగుతూనే ఉంటుంది. అందుకు నాందిగా ప్రతిక్షణం మనిషిలో అనేక ఆలోచనలు రూపుదిద్దుకుంటూనే ఉంటాయి. మనిషి ఎవరో మనిషికున్న శక్తేంటో ఎరిగిన దేవుడు బైబిలు ద్వారా మనిషికి సరైన నిర్వచనం ఇచ్చారు. అందుకు సాక్ష్యంగా 'మనిషి దేవునికి ప్రతిరూపం' అని బైబిల్లో చూడగలం. దాన్ని కాదనగల ఆస్తికులెవరూ లేరు. మనిషి భూమి ఉపరితల, అంతర్భాగాల్లోనే గాక అంతరిక్షంలో ఉన్న వాటిపై మాత్రమే ప్రయోగాలు చెయ్యగలడు. మనిషి విజ్ఞానానికి పరిమితం ఉందని తెలుసు. మనిషి చేసే ప్రయోగాలకు ఆధారమైన ఈ సృష్టిని సృజించినవారు దేవుడు. గనుక మనిషి ఎంత ప్రసిద్ధి చెందినా అది దేవుని వలనేనన్నది మర్చిపోకూడదు. గాని అనేకమంది నేడు దేవునిని ప్రక్కన బెట్టి మనిషే గొప్పవాడని చెప్పుట ఎంతో బాధాకరం. అందుకే మనిషి చేసిన ప్రయోగాల్లో కొన్నే విజయం సాధిస్తున్నాయి. మరికొన్ని అపజయం పొందుతున్నాయి. ఎందుకంటే మనిషి గర్వంలో మునిగిపోతున్నాడు, ఇక అన్ని విషయాల్లో విజయాలు వరిస్తే మనిషిని పట్టలేం. అందుకే దేవుడు అప్పుడప్పుడు ఫలితాలను తారుమారు చేస్తుంటారు. అపజయం నుంచి పాఠాలు నేర్చుకొని మరింత నేర్పరి తనంతో జయం పొందాలన్నదే దేవుని కోరిక. అందుకే మనిషికీ అపజయాలు.

★ **ఆహా, దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.**

ఎన్ని అపజయాలు వచ్చినా మనిషి ప్రయత్నం మాత్రం ఆపడు. ఎందుకంటే మనిషి దేవుని కుమారుడు కాబట్టి. దేవుని స్వాధీనంలో సృష్టి ఉన్నదని బైబిలు చెబుతుంది. అలాగే మనిషి కూడా తన స్వాధీనంలో భూమినే కాదుగాని సమస్త సృష్టిని ఉంచుకోవాలన్న ఆకాంక్ష కలిగినవాడిగా ఉన్నాడు. అదే ఓనాటికి మనిషి విజయ కారణం కాగలదు. విజయానికి సుళువైన మార్గం...

★ **ముందుగా ఆయనకిచ్చి, ప్రతిఫలము పొందగలవాడెవడు?**

చూచారుగా దేవునికి ముందుగా ఇచ్చి ప్రతిఫలము పొందాలంటోంది బైబిల్. దాన్ని మనిషి మరిచిపోవుట ఆనవాయితీగా మారిపోయింది. అందుకే మనిషికి అపజయాలు ఎదురౌతున్నాయి. అందువల్ల మనం ఎప్పుడైనా ఏ పనైనా చేసినప్పుడు ముందుగా దేవునికి అప్పగించాలి. అప్పుడు ఆ పని సఫలమే గాని విఫలం కాదు. అలాగే ఆ పని సఫలం కాగానే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఆ ఘనతను ఆయనకే ఆపాదించాలి. అలా మనం చేస్తే తద్వారా ఆయనే మనకు సరైన ఘనత మహిమను ఇస్తారన్నది బైబిల్లోగల దేవుని మనస్సెరిగినవారి హితబోధ.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

***ఎందుకు?!:*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

సం॥ చందా ₹**200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

విశాఖ మారనాత విశ్వాస సమాజం ఆధ్వర్యంలో సేవకుల సదస్సు &

# ఆధ్యాత్మిక స్వస్థత పండుగలు




విదేశీ మిషనరీలచే సాక్ష్యం వినిపింపజేస్తున్న దైవజనులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి

*ఫిబ్రవరి 7-9, విశాఖ:* రాష్ట్రంలో ప్రముఖులుగా గుర్తించబడే దైవజనులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి ముఖ్య ప్రసంగీకులుగా విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో సభలు జరిగాయి. అందులో భాగంగానే స్థానిక చందన మోహనరావు ఫంక్షన్ హాల్‌నందు సేవకుల సదస్సు జరిగింది. విదేశీ మిషనరీలు వచ్చిన ఈ కార్యక్రమాల్లో 'మారనాత'లో చదివిన విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు' ఇచ్చారు. విదేశీ మిషనరీ మాట్లాడుతూ.. సేవకువచ్చిన మీరు శ్రమలకు వెరవరాదన్నారు. సేవంటే అంత సుళువేమీ కాదన్నారు. అయినా సరే, దేవుడు నమ్మదగినవారని తన వారిని రక్షింప సమర్థుడనీ చెప్పారు. పట్టాలు తీసుకున్నవారిని బలపర్చే మాటలూ చెప్పారు.

సాయంత్రం గురజాడలో జరిగిన సభల్లో దైవజనులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి ప్రసంగించారు. తానేవిధంగా ప్రభువును నమ్మారో చెప్పారు. ఏ విధంగా బలపడ్డారో తెలిపారు. యువతకు మరువరాని విధంగా సలహాలిచ్చారు. తద్వారా తమ్మునుతాము కాపాడుకోగలరని చెప్పారు. ప్రస్తుత సమాజ ధోరణిని కళ్లకు కట్టినట్లు చెప్పి యువతను జాగరూకులను చేసారు. యేసు నమ్మేందుకు, ఆయన సేవ చేసేందుకు గల కారణాలను, తద్వారా లభించే ఘనత ఆశీర్వాదాలను గురించి వివరించారు. బ్రదర్ ఎ.ఆర్.స్టీవెన్‌సన్ డాన్సులు, పాటలు ఈ సభల్లో విశాఖ వాసులను అలరించాయి.

మొదటిపేజీలో 'క్రైస్తవనాడు' లోగోకు కొద్దిపాటి మార్పులు చేశాం. మార్పు చేర్పులపై పాఠకుల అభిప్రాయం కోరుతున్నాం.

# ప్రతిజిల్లాలో... పాస్టర్ శివలాజరస్ సాక్ష్యంతో కూడిన బోధ!



పాస్టర్ శివశంకర్‌లాజరస్ (విశాఖ)



డా. డేనియల్‌పాల్‌తో పాస్టర్ శివశంకర్‌లాజరస్

తూర్పుగోదావరి మండపేటలో పాస్టర్ శివశంకర్ లాజరస్ సాక్ష్యంతో కూడిన బోధ వినిపించారు. జనవరి 25 నుండి 31 వరకు 'పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు' డా. డానియల్ పాల్ నిర్వహించారు. ఈ సభల్లో బోధించేందుకు రాష్ట్రంలో ప్రముఖులుగా గుర్తించబడే అంతర్జాతీయ ప్రసంగీకులు వచ్చారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా జగిత్యాల్లో పాస్టర్ శివశంకర్ లాజరస్ సాక్ష్యంతో కూడిన బోధ చేశారు. ఆయా సభల్లో ఆయన సాక్ష్యం పుస్తకాలను విశ్వాసులకు అందుబాటులో ఉంచారు. అవి చదివి అందున్న కొన్ని సంగతులపై తనతో కొందరు చర్చించినట్లు పాస్టర్ శివలాజరస్ చెప్పారు.




## చాకిరేవు

-ఎడిటర్

### టి.వి. బోధకుల దాడిలో..!

# విశ్వాసులు ఎదిగేదెప్పుడు?

క్రైస్తవ విశ్వాసాన్ని గూర్చి బలపర్చే చానళ్లు తెలుగులో ఉండుట సంతోషమే! బోధకులూ ఎక్కువౌతున్నారు. ఇదీ సంతోషంచదగ్గదే!! కాని విశ్వాసుల్ని 'డబ్బులడక్కుండా' బోధించేవారున్నారా?! అంటే లేరనే చెప్పాలి. వీరు బోధిస్తారట. అదీ వీరికినచ్చినట్లు. వీరికి మాత్రం స్పాన్సర్ విశ్వాసులు చెయ్యాలట. ఇదేం చోద్యం. స్పాన్సర్‌షిప్ ఏమైనా తక్కువా అంటే కానేకాదు. ప్రతీప్రోగ్రాం వేల రూపాయాల్లోనే ఉంటుంది. విశ్వాసుల్లో అంత డబ్బుపెట్టగలిగినవారు, లేనివారూ ఉంటారుగా, ఉన్నవారు పెట్టగలరు. మరిలేని వారిసంగతో? లేకపోతే మానేస్తారు అమాత్రానికే ఇలా వ్రాయాలా అని మీలో కొందరనుకోవచ్చు. అలా భావించేవారు గమనించాల్సింది ఒకటుంది. టి.వి.లో ఆయా బోధకులు స్పాన్సర్‌షిప్‌ను గూర్చి చెబుతున్నప్పుడు ప్రభువు మమ్మును ప్రేరేపిస్తే అనో లేక ప్రేరేపించిన కొలదీ అంటుంటారు. ఇది చాలా అసంబద్ధమైన సంగతి. స్పాన్సర్ చేయలేని బీద విశ్వాసుల మనోభావాలు ఈ విషయంలో ఎంతో దెబ్బతింటున్నాయన్న చర్చలు వీరికి వినపడట్లేదా లేక వీరు వినపడనట్లు చెవులు మూసుకుంటున్నారా? ఆలోచించాలి. బీదలు ఇవ్వలేకపోతే వారిని ప్రభువు ప్రేరేపించనట్లా? టి.వి.లో కన్పడే ప్రతి బోధకుడు అంతో ఇంతో 'ఈ లోకంలో' సమకూర్చున్నవారే! కాదనగలవారెవ్వరు? వీళ్లేమో కూర్చుకుంటారు. టి.వి.ల్లో వీళ్లను వీళ్లు హైలెట్ చేసుకుంటుంటారు. వీరి ప్రోగ్రాంలను మాత్రం ఇతరులు స్పాన్సర్ చెయ్యాలనుట ఏం భావ్యం? సాధారణంగా అందరు టి.వి.బోధకులు లోకంలో 'స్థిరపడిన' పాస్టర్లులేక మినిస్ట్రీల అధిపతులే. వీరిచే నడిపింపబడే విశ్వాసులుంటారుగా వాళ్లివ్వరా? ఇస్తారు. వీళ్లమో అవీకావాలి. ఇవీ కావాలి. ఏదీ వదలం అన్న చందంగానే ఎక్కువగా ఆలోచిస్తారట. **కొందరు టి.వి. బోధకులైతే బీదవాడు స్పాన్సర్ చేసాడు ఆశీర్వదించబడ్డాడు. నిరుద్యోగి స్పాన్సర్ చేసాడు ఉద్యోగం వచ్చిందని చెప్పే మోసకరమైన మాటలను ఆలకింపకుడి.** ఇలా చాలా చవుకబారు కబుర్లు చెప్తూ అమాయకుల్నెందరో ప్రలోభపెడ్తున్నారు అనేక ప్రాంత కాపర్లు వాపోతున్నారు. మా విశ్వాసులు వీళ్లకు పంపించేస్తున్నారు. అందువల్ల సంఘాల్లో కానుకలు తగ్గిపోతున్నాయి. తద్వారా మా సేవ కుంటుబడుతుందని వేదన కూడా చెందుతున్నారన్న చర్చలు ఆంధ్రా అంతటా జరుగుతున్నాయి. టి.వి.బోధకుల మాటల్లో అనేక చోద్యాలు కన్పడుతుంటాయి. అవెలా ఉంటాయంటే ఎవరైనా ఓ వ్యక్తి యేసుని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని, ఆయన జీవితం దేవుని మార్గంలో అనేకులకు మాదిరికరంగా సాగుతుందని మాత్రం చెప్పరు. కాని మా సంఘానికి వచ్చి కానుకిస్తానని, ప్రోగ్రాంని స్పాన్సర్ చేస్తానని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. ఇలా ఉంటాయి అత్యాశాపరుల ధుర్బోధలు. మీరు ఇప్పటికెన్నిసార్లో వినే ఉంటారు. వీరి ఆధ్వర్యంలో నడపబడే సంఘం పేరునే ప్రఖ్యాతి పరచుటకు సాయశక్తుల ప్రయత్నిస్తుంటారు. అంతే గాని అందర్ని నడిపే దేవుడే గొప్పవారని చెప్పుట, దేవునివైపు వ్యక్తుల్ని నడుపుట కన్పడట్లే! మరి వీళ్ల వ్యక్తులను దేవునిని మాత్రమే ఘనపర్చువారిగా మార్చేదెప్పుడు? ఆలోచించాలి. ప్రసంగం అరగంట. అందులో అత్యధిక సమయం వీరిని గూర్చి, వీరి ప్రజ్ఞాపాటవాల్ని గూర్చి చెప్పుటకే అధిక సమయం కేటాయించుట చూస్తున్నాం. ఇక మిగిలిన ఆ కొంత సమయం కూడా లోకచర్చలతో కూడిన కథలు, కథనాలు, పనికిమాలిన ఉపమానాలు నిండుకొని వాక్యాన్ని వెనక్కి నెట్టివేయుట కూడా చూస్తున్నాం. ఇది దేవునిలో భ్రష్టత్వం. అందరూ అలాగని కాదుగాని కొందరు టి.వి. బోధకులు వాక్యానికి ప్రాముఖ్యతనిస్తూ చెబుతున్నారు. ఇది హర్షించదగిన పరిణామం. ఈ మంచి చెడులను బేరీజు వేస్తూ దేవునిలో ఎదుగుటకు వ్యక్తుల్లోనైనా, విశ్వాసుల్లోనైనా ఎందరికి లేఖనావగాహనుంటుంది. అనేకమందిలో లేఖనాలయందు అవగాహన ఉండదు. కాబట్టి ఆయా బోధకులు ఏం బోధించిన అదే నిజమని నమ్మి వాటిని గుడ్డిగా అనుసరిస్తున్నవారు కూడా ఉంటారు. అందువల్ల స్వప్రయోజనాలను ఆశించి ధుర్బోధలు బోధించే బోధకుల మాటలను నమ్మి అమాయకులైన అనేకమంది మోసపోతూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకొంటున్నారని వినికిడి. లేఖన పండితులైతే ఇట్టి బోధకుల్ని గూర్చి చెప్తూ వీరి బోధలను నమ్మేవారు ప్రభువన్నట్లు గుడ్డివాడు గుడ్డివాడికి త్రోవచూపితే ఇద్దరు గుంటలో పడతారన్న లేఖనం గుర్తుచేస్తున్నారు. కాబట్టి ఇకపై అందరూ ఎదిగేందుకు ప్రతి బోధకుని బోధలను లేఖనాల ప్రకారం సరిచూస్తూ సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వివరించ సంకల్పించాం. ఆయా బోధకుల ఫోటోలు, వారు ఛానల్లో బోధించే సమయం స్పష్టంగా ఇస్తూ వారి తప్పులను ఖండిస్తూ వివరిస్తాం. అవి చదివి విశ్వాసులు దేవునిలో అనగా వాక్యంలో మాత్రమే బలపడి అట్టి ధుర్బోధకుల ఆటకట్టించాలి. వారిని వారి ధుర్బోధల్ని నిలబెట్టి ప్రశ్నించండి. అందుకు క్రైస్తవనాడు మీకెప్పుడు తన సహాయం అందిస్తుంది. క్రైస్తవనాడు పాఠకులు ధుర్బోధకుల్ని ఎదిరించే క్రీస్తు పరిచారకులవాలన్నదే మా ఆకాంక్ష. ఆంధ్రా అంతటా క్రైస్తవనాడుకు ఇప్పటికే ఎందరో అట్టివారు గలరని పాఠకులిచ్చిన సాక్ష్యానిబట్టి నమ్ముతున్నాం. ఇకపై వరుసగా మన క్రైస్తవనాడులో వాటి వివరాలు, ఆయా బోధకుల ప్రజ్ఞాపాటవాలు, లోకచతురోక్తులతో అధికసమయం వారెలా వ్యర్థం చేస్తూ తమ పబ్బం గడుపుకొంటున్నారో చదవండి. దేవునికోసం మాత్రమే బ్రతకండి. మీ గురించి మీరే ప్రార్థించుకొనుట అలవర్చుకోండి. మీ ప్రార్థన దేవుడు తప్పక వింటారు. ఆయనకెటువంటి పక్షపాతం లేదని గ్రహించండి. ఎవరో ప్రార్థిస్తారని తద్వారా మీకేదో అయిపోతుందన్న భ్రమలో జీవించకండి. మీరు ప్రార్థన కోరే సమయానికి ఆ బోధకుడు లభ్యంకాకపోతే మిమ్మల్నెవరు కాపాడతారు? ఆలోచించండి. అందువల్ల మీరు అనుకున్న సమయమేదైనా, ప్రార్థించే అవసరమేదైనా, వినే దేవునినే మనం కలిగి ఉన్నామన్న సంగతి ప్రతిక్షణం గుర్తుంచుకోండి. ప్రార్థనకు జవాబిచ్చుట దేవుని ఇష్టం. మనకు ఏవి అవసరమో అవి మాత్రమే ఇచ్చే వారే మన కన్నతండ్రియైన దేవుడు. ప్రార్థించడం మీకు రాదనుకోకండి. మన హృదయాంతరంగాల్ని ఎరిగి మనల్ని గూర్చి ప్రార్థించి మనకు అవసరమైనవి తన ఇష్టప్రకారం ఇచ్చే దైవ కుమారుడైన క్రీస్తే మనకు తోడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువే మన కోసం దేవుని నిరంతరం వేడుతున్నారని లేఖనాలయందు చూడగలుగుతున్నాం. కాబట్టి లేఖనాలను నమ్మండి. లేఖనాలయందు మాత్రమే బలపడండి.




నేడు క్రైస్తవ సమాజంలో బోధలు, సంఘాల్లో జరుగుతున్న సంఘటనల ఆధారంగా అందరూ గ్రహించే విధంగా ఈ శీర్షిక ఉండనుంది. ఈ శీర్షికలో సన్నివేశాలు, పాత్రలను గురించి మీరు ఇదివరలో చూచి లేక వినుండొచ్చు. లేదా ఇకముందైనా మీకు ఆ అనుభవం కలగొచ్చు. ఏదేమైనా సత్యాన్ని అనగా వాక్యాన్ని తెలియజేయుటయే దీని ముఖ్యోద్దేశం. ఇక చదవండి... ఆశ్చర్యపోకతప్పరన్నది నా నమ్మకం. – బ్రదర్ వై.యల్.రవిరాజు

# సువర్ణావకాశం

**అనేకుల అసత్య బోధలకు విసుగుచెందారా? అటువంటి వారి మాటలను నమ్మి మోసపోయారా? వారు చెప్పేది అసత్యాలని గమనించారా? వారి గురించి ఎవరికి చెప్పినా విమర్శలపాలగుచున్నారా? అన్నీ తెలిసినా ఎవరికీ చెప్పలేక ఆవేదన చెందుతున్నారా? అయితే, మీ ఆవేదనను తీర్చుటకు 'క్రైస్తవనాడు' పేపరు వేదిక కానుంది. వారెంతటివారైనా, వారి అసత్య బోధలను, వారు నిర్వహించే పనులలో అక్రమాలను సంబంధించి మీ దగ్గరున్న ఆధారాలను పంపండి. వాటిని పరీక్షించి మరిన్ని ఆధారాలను మేము సేకరించి 'క్రైస్తవనాడు' పేపర్లో ప్రచురిస్తాం. అందుకు తరతమ బేధాలు లేవన్నది 'క్రైస్తవనాడు' ఎప్పటినుండో చెప్తున్నదే. ఎదుటవారిని ఆలోచింపజేసి దేవునిలో ఎదుగుటకు దోహదపడే ఏ రచనలైనా ప్రచురించుటకు వెరవం.**

హైద్రాబాద్

# కల్వరి టెంపుల్ యూత్ ఫెస్టివల్





***జనవరి 26, హైద్రాబాద్ :*** కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో జనవరి 26న 'యూత్ మీటింగ్' జరిగింది. నూతనంగా నిర్మించబడిన 'కల్వరి టెంపుల్'లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన మీటింగ్‌లో బ్రదర్ పి. సతీష్ కుమార్ వాక్యమందించారు. 12 వేలకు పైగానే యువత పాల్గొన్నారు. ఆరాధన ఛానల్ అధినేత పాల్ దేవ ప్రియం మధ్యాహ్నం తర్వాత హాజరైయ్యారు. ఇన్ని వేలమందికి భోజన సదుపాయాలు చేయుటలో 'కల్వరి టెంపుల్' చేసిన ఏర్పాట్లు మెచ్చదగినవే. అందుకు 'కల్వరి టెంపుల్'లో భాగమైన యువతే ప్రధానకారణం. 'కల్వరి టెంపుల్' నిర్మాణంపైనే నాడక్కడ విరామ సమయంలో చర్చలు జరిగాయి.




❒ మనిషి మెదడు మెమొరీ స్టోరేజీ సామర్థ్యం... 2.5 పెటాబైట్లు లేదా 10లక్షల గిగాబైట్లు. అర్థమయ్యేలా చెప్పాలంటే, మన మెదడును ఒక డిజిటల్ వీడియోను రికార్డర్ అనుకున్నామనుకోండి... అందులో 30లక్షల గంటల టీవీ షోలు రికార్డు చేసుకోవచ్చు.



❒ తూనీగ గంటకు 50నుంచి 60మీటర్లు ప్రయాణిస్తుంది.


❒ శరీరంలోని కండరాలన్నిటిలోకీ నాలుకే బలమైనది.

❒ 8,000 మెగా టన్నుల బరువుండే బాంబుల్లో ఎంత శక్తి ఉంటుందో సాధారణ తుఫానుకు అంత శక్తి ఉంటుంది.

❒ క్రెడిట్ కార్డు బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నది నలుగురిలో ఒక్కరే.

❒ నీలికళ్లు ఉన్నవారు చీకట్లో మిగతా వాళ్లకంటే కొంచెం ఎక్కువ దూరం చూడగలరు.

❒ గుండె రోజుకు సగటున లక్షసార్లు కొట్టుకుంటుంది.



❒ యు.ఎస్.లో చెవులు బాగా పనిచేసే వారి కంటే చెవిటి వారి డ్రయివింగే బాగుందనే ఒక రికార్డు ఉంది.

❒ ఆహారధాన్యాలు నాశనం అవటానికి ఇతర కారణాలు ఎన్ని ఉన్నా వాటిలో 1/3 వంతు మాత్రం ఎలుకల వల్లే.

❒ ఐర్లాండ్‌లో మొత్తంలో పండుతున్న బార్లీ పంటలో ఏడు శాతం పూర్తిగా ఆ దేశ ఫేవరేట్ బీర్ అయిన 'గిన్నిస్ బీర్' తయారీకే ఉపయోగిస్తున్నారట.

❒ అమెరికాలో పొడవైన హైవే రూట్ నెంబర్ 6. ఆ రోడ్డు మసాచ్యుసెట్స్ నుంచి ప్రారంభమై పద్నాలుగు రాష్ట్రాలను కలుపుతూ కాలిఫోర్నియాలో ముగుస్తుంది.

❒ ప్రపంచం మొత్తం మీద బాగా ఎత్తైన ప్రదేశంలో నిర్మించిన విమానాశ్రయం బొలీవియాలోని లా పాజ్ విమానాశ్రయం.

❒ టెలిఫోన్‌ను కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రహంబెల్ తన తల్లి, భార్యలతో ఫోన్‌లో మాట్లాడలేకపోయాడు. వాళ్లిద్దరూ పుట్టుకతోనే చెవిటివాళ్లు.

❒ అధికారిక రాజధాని లేని ఒకే ఒక్క దేశం నౌరు. ఆస్ట్రేలియా ఖండంలోని దేశమిది. ప్రభుత్వ కార్యాలయాలన్నీ యారెన్ అనే జిల్లాలో ఉంటాయి కాని దాన్ని రాజధానిగా పరిగణించరు.

❒ మనిషి పరిగెత్తే వేగం (గంటకు 25 మైళ్లు) చిరుత పులి (గంటకు 60 మైళ్లు)తో పోలిస్తే సగంకన్నా తక్కువ.

❒ ప్రపంచంలో కార్లు, మనుషుల నిష్పత్తి ప్రకారం ప్రతి పదకొండు మందికీ ఒక కారు చొప్పున ఉంది.

❒ ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి సుమారు మూడు లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటే అందులో పావువంతు చైనీయులే.




❒ మామూలు వ్యక్తుల్లో కన్నా కవలల్లోనే ఎడమచేతి వాటంవారు ఎక్కువని ఒక సర్వేలో తేలింది.

❒ అమెరికా, నెదర్లాండ్స్ జాతీయగీతాల్లో ఆయా దేశాల పేర్లుండవు. ప్రపంచం మొత్తమ్మీదా అలాంటి జాతీయగీతాలున్న దేశాలు ఆ రెండే.

❒ బిజినెస్ చేయటంలో జపాన్, పెరూ దేశాల మహిళలు పురుషుల కంటే ఎక్కువ ఉత్సాహవంతులు.

# భస్మ బుధవారం

**యోవేలు 2:12-17, 1 యోహాను 1:7-11, మత్తయి 6:16-18**



**రెవ. కొలకలూరి జయరాజు**
M.A., B.D., Dip. C.A
**బ్రదరన్ చర్చ్, రాజమండ్రి**

క్రైస్తవులకు క్రిస్మస్, నూతన సంవత్సర పండుగలు వేడుకగా ఉన్నాయి. ఈస్టరు పండుగ క్రైస్తవ్యానికి నిదర్శనమై మన విశ్వాసానికి బల ప్రదర్శనగా ఉన్నది. క్రీస్తు నేడు లేచెను. హల్లెలూయ అని సగర్వంగా చెప్పడానికి ముందు లెంట్‌కాల ఆచరణ క్రీస్తు బిడ్డలకు ఒక ఈవిగానున్నది. దానికి ఆరంభకాలము భస్మ బుధవారము. మానవ జీవితము యావత్తు మహిమాన్వితుని పాదచరనాలలో గుప్తమైయున్నది. భస్మ బుధవారము అంటే బూడిద బుధవారము. అంటే మానవుడు బూడిద అని గుర్తెరగాలి. అద్వితీయ దేవుని ఆజ్ఞనుబట్టి నీవు మట్టినుండి తీయబడ్డావు. గనుక మన్నైపోతావు. ఇది అక్షరాలా సత్యము. మట్టికి మన్నుగాను, బూడిదకు బూడిదగాను, దుమ్ముకు దుమ్ముగాను భూమికి చేరుదువు. విలువైన వస్త్రములు, ఆస్థిపాస్తులు మనతో రావు. ధనవంతుని విలాస జీవితము, విలువైన జీవితము విశ్వంలో కలిసిపోవును. మన ప్రగల్భాలు, వీరశూరకార్యాలు గాలిలో కలసిపోతాయి. ఈ నగ్న సత్యము తెలియక మనము అనేక ఆలోచనలు, తలంపులు మనమదిని వేధిస్తాయి.

భస్మ బుధవారంతో లెంట్ కాలము ఆరంభమగుచున్నది. లెంట్ అను పదము Anglo Saxyon పదమైన "Lecten" అను పదము నుండి వ్యుత్పత్తి యగుచున్నది. దీనికి అర్థము చీల్చు, పగులకొట్టు, చిగుర్చుటకు ఆరంభము, వసంతకాలము (Spring) అను అర్థములు కలవు. యజ్ఞ పశువును దహించిన తర్వాత అవశేషమును బయటపడవేయుదురు. అప్పుడు వాటిని కాల్చినప్పుడు దాని కాల్చినప్పుడు బూది తయారగును. అనగా విలువైన మానవుడు బూడిదతో సమానమని గుర్తెరగాలి. విచారములో నున్నవారు తలలపై బూడిదను లేక బూడిద రేణువులను తలలపై జల్లుతారు. కాథలిక్ సంఘములో మట్టలాదివారము నాటి మట్టలను కాల్చి ఆ బూడిదనుగురువు భక్తులపై చల్లుదురు. కొన్ని పర్యాయములు నొసటపై బూడిదను రాయుదురు. బిషప్ చార్లెస్ గారి ఉద్దేశములో భస్మ బుధవారము అంటే రక్షింపబడిన విశ్వాసులు ఈస్టరు నాడు బాప్తిస్మము తీసుకొనుటకు సిద్ధపాటు కాలం అని అన్నారు. భస్మ బుధవారము అనగా తిరిగి ఉపవాసపు ప్రార్థనల ద్వారా దేవుని దగ్గరకు చేరుట. బూడిద తగ్గింపు జీవితమునకు, పశ్చాత్తాపమునకు గుర్తుగానున్నది. పాత నిబంధన కాలములో శ్రమ, కష్టము వచ్చినప్పుడు బూడిదెలో కూర్చొనుట, బూడిద రాసుకొందురు. గెడ్డము పెంచుకొందురు. తలను చింపిగా చేసుకొందురు. శరీరమును గాయపర్చుకొందురు. గెనె పట్ట కట్టుకొందురు. దానియేలు తలపై బూడిదను పోసుకొన్నాడు. గోనెపట్ట కట్టుకొని బూడిదలో కూర్చున్నాడు. యోబు బూడిదలో కూర్చున్నాడు. మొర్దెకై వస్త్రములు చింపుకొని బూడిదలో కూర్చున్నాడు. లెంట్‌కాలము 40 దినములు. ఆదివారములలో కలిపి 47 దినములు. పునరుత్థాన దినములు మినహా యిస్తే 40 దినములు. 40 సంఖ్య శ్రమకు గుర్తుగానున్నది. ప్రభువు యూదయ అరణ్యములో 40 దినములు ఉపవాసమున్నారు. జలప్రళయ వర్షము 40 రోజులు.

*6లో...*

# బయల్పడిన రాజైన హేరోదు సమాధి



డా.జి.ప్రకాశ్ బాబు,
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆంధ్రాయూనివర్సిటీ,
విశాఖపట్నం.

శిశువైన యేసుప్రభువును చంపేందుకు బెత్లేహేములోని రెండేళ్లలోపు శిశువులందరినీ హత్య చేయించిన క్రూరుడైన రాజైన హేరోదు సమాధిని ఇటీవల ఇజ్రాయేల్ దేశంలోని బెత్లేహేము సమీపంలో కనుగొన్నారు. మొదటి శతాబ్దపు చరిత్రకారుడు ఫ్లేవియస్ జోసెఫస్ నిర్దేశించిన దాని ప్రకారం ఇజ్రాయేల్ పురాతత్వ శాస్త్రవేత్త ఎహద్ నెట్జర్ హేరోదు చక్రవర్తి సమాధి కోసం మూడు దశాబ్దాలుగా తవ్వకాలు జరుపు తున్నారు. చివరకు ఆయన ప్రయత్నాలు ఫలించాయి. 2007 మే 8న బెత్లేహేముకు మూడు మైళ్ల దూరంలో హేరోదు సమాధి బయల్పడింది. మత్తయి సువార్త ప్రకారం రాజైన హేరోదు తాను జ్ఞానుల వలన వివరముగా తెలిసికొనిన కాలమును బట్టి బెత్లేహేములోను, దాని సకల ప్రాంతములలోన, రెండు సం॥లు మొదలుకొని తక్కువ వయస్సుగల మగపిల్లలనందరిని వధించమని ఆజ్ఞాపించాడు. హేరోదు చనిపోయిన తరువాత ప్రభువు దూత ఐగుప్తులో యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమై నీవు లేచి, శిశువును తల్లిని తోడుకొని ఇశ్రాయేలు దేశమునకు వెళ్లుము. శిశువు ప్రాణము తీయజూచు చుండిన వారు చనిపోయిరని చెప్పెను. అప్పుడతడు లేచి, శిశువును తల్లిని తోడుకుని ఇశ్రాయేలు దేశమునకు వచ్చెను. అయితే అర్కెలాయు తన తండ్రియైన హేరోదునకు ప్రతిగా యూదయ దేశమును ఏలుచున్నాడని విని, అక్కడికి వెళ్ల వెరచి, స్వప్నమందు దేవుని చేత బోధింపబడినవాడై గలిలయ ప్రాంతమునకు వెళ్లి, నజరేతను ఊరికి వచ్చి అక్కడ కాపురముండెను.

రాజైన హేరోదు తన మరణానికి ఐదారు సం॥లకు ముందు హేరోదియం అనే కోటలాంటి ప్రదేశంలో మరణానంతరం తనను సమాధి చేయమని చెప్పినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. మే 8న బయల్పడిన వాటిలో మసోలియం, ఒక విలువైన ఆభరణం ముక్కలు, ఎనిమిది అడుగుల పొడవైన రాతి శవపేటిక లభించాయి. అయితే హేరోదు సమాధికి సంబంధించిన ఎటువంటి శిలాశాసనం లభ్యం కాలేదు. నెట్జర్ బృందం 1978 నుండి 2006 వరకు టోంబ్ ఎస్టేట్‌గా పిలువబడుతున్న ఎత్తుగా ఉండి, పైన చదరపు ప్రదేశంగల చిన్న కొండ వద్ద తవ్వకాలు జరుపుతున్నారు. హేరోదు మరణించిన తరువాత రోమ్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపిన యూదా మతాభిమానులు హేరోదు సమాధిని ధ్వంసం చేశారు.

రోమన్ సామ్రాజ్య ప్రతినిధిగా బెత్లేహేము పాలకునిగా హేరోదు నియమించబడ్డాడు. ధ్వంసం చేయబడిన యూదుల దేవాలయాన్ని తిరిగి హేరోదు నిర్మించినప్పటికీ, ఆయన వారి అభిమానాన్ని చూరగొన లేకపోయాడు. హేరోదు పాలన పట్ల యూదులు ఆగ్రహముతో ఉండేవారు. రాజైన హేరోదు తనను తాను యూదునిగా చెప్పు కొన్నప్పటికీ యూదులపై విపరీతమైన పన్నులు విధించే వాడు. రోమా సామ్రాజ్యంలోనే అతిపెద్ద రాజప్రాసాదాలలో ఒకటిగా నిలిచేటట్లు హేరోదియము నిర్మించాడు. ఇందులో అందమైన తోటలు, కొలనులు, గుర్రపుశాలలు ఉండేవి. చారిత్రాత్మక స్మారక కట్టడాలను నిర్మించడం ద్వారా హేరోదు "చక్రవర్తి" అనే బిరుదును పొందగలిగాడు. అయితే అతడు తన భార్యలలో ఒకరిని, కుమారులలో ముగ్గురిని, ఒక యూదుల శాస్త్రిని చంపించాడు. జోసెఫస్ రచనలద్వారా తాము రోమన్ చక్రవర్తి సీజరు కంటే ఎక్కువగా హేరోదు గురించి తెలుసుకున్నట్లు మిచిగాన్ యూనివర్శిటీ ఆచార్యులు పాల్ మేయర్ తెలిపారు.

**లోకోక్తులు :** ➤ మాట్లాడే సమయం, మౌనంగా ఉండే సమయం వేరువేరుగా ఉంటాయి.
➤ 'ఇరవై ఏళ్ళప్పుడు సాహసం, ముప్పైలలో శక్తి, నలభైలలో సంపద యాభైలలో వివేకం లేనివారికి అవి ఎప్పటికీ ఉండవు.

## భస్మ బుధవారం (5వ పేజీ తరువాయి...)

ఈ లెంట్ కాలాన్ని ఉపవాస దినములు అన్నారు. హైందవ సాంప్రదాయము నుండి ప్రభువుని నమ్మిన వార్ని దృష్టిలో ఉంచుకొని రెవ. ఈ నైడార్ఫర్ గారు ఒక పుస్తకమును వ్రాశారు. దేవునికొరకు ప్రత్యేకముగా కనిపెట్టు దినములను రొగేషన్ దినములు అనగా ప్రార్థన దినములని పిలుచుచున్నాము. సేవకులు అభిషేకము పొందు దినములు ఉపవాస దినములుగా వాడుకలోనికి వచ్చెను. వీటిని ఎంబరు దినములని అన్నారు.

భస్మ బుధవారము యొక్క ఆత్మీయ రూపకము విధేయత, తగ్గింపు జీవితము, యేసుక్రీస్తు ప్రభువు వారు తగ్గించుకొన్నారు. మనకై సిలువ ఎక్కారు. గాయపర్చబడ్డారు. అమూల్య రక్తమును మనకై కార్చారు. ఆ రుధిర స్రవంతిని మనము నిత్యము జ్ఞాపకము చేసుకొనుటకే ఈ లెంట్ కాలము. ఆరంభ కాలమైన భస్మబుధవారము మనము దుమ్ము, ధూళియనే సత్యముతో ముందుకు సాగుదుము.

అప్పుడే పునరుత్థాన పండుగలో పాలుపంపులు పొందగలము. యేసుకే మహిమ! పునరుత్థాన బలము మీకందరకు కల్గుగాక!

## ఫిబ్రవరి...నాడు!

History...'FEBRUARY'!

➤ క్రీ.శ.1884లో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ మొదటి ఎడిషన్ విడుదలైంది.
➤ క్రీ.శ.1964లో 'యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా' స్థాపన.
➤ క్రీ.శ.2003లో అమెరికా ప్రయోగించిన అంతరిక్షనౌక కొలంబియా నేలకూలింది. ఆ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన కల్పనా చావ్లాతో పాటు మరో ఆరుగురు వ్యోమగాములు మరణించారు.

**ఫిబ్రవరి 1**

➤ క్రీ.శ.1835లో భారతీయ విద్యావిధానాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే పాశ్చాత్యీకరించాడు. ఇంగ్లీషును అధికారిక, బోధనా భాషగా ప్రవేశపెట్టాడు.
➤ క్రీ.శ.1913 ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వేస్టేషన్ న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్ ప్రారంభమైంది.
➤ క్రీ.శ.1933లో ఛాన్సలర్‌గా ఎంపికైన మూడోరోజునే హిట్లర్ జర్మన్ పార్లమెంటును రద్దుచేసి కొత్తగా ఎన్నికలకు పిలుపునిచ్చాడు.
➤ క్రీ.శ.1935లో 'పాలిగ్రాఫ్ మిషన్'(లై డిటెక్టర్)ను మొదటిసారి పరీక్షించారు.

**ఫిబ్రవరి 2**

➤ క్రీ.శ.1925 బాంబే వి.టి.స్టేషన్ – కుర్లా నడుమ(సుమారు 9.5 మైళ్లు) మొట్టమొదటి ఎలక్ట్రిక్ రైలు నడిచింది.

**ఫిబ్రవరి 3**

➤ క్రీ.శ.1948లో గాంధీజీ హత్యనంతరం 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్'(ఆర్.ఎస్.ఎస్.)ను భారత ప్రభుత్వం నిషేధించింది. అనేక చర్చల అనంతరం 1949 జులైలో నిషేధాన్ని ఎత్తివేశారు.

**ఫిబ్రవరి 4**

➤ క్రీ.శ.1959లో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్(మైక్రో చిప్)ను రూపొందించిన జాక్ కిల్బీ దానికి పేటెంటు హక్కులు పొందాడు.

**ఫిబ్రవరి 5**

➤ క్రీ.శ.1931లో జవహర్‌లాల్ నెహ్రూ తండ్రి మోతీలాల్ నెహ్రూ మరణించారు.

**ఫిబ్రవరి 6**

➤ క్రీ.శ.1895లో విలియం జి.మోర్గాన్ 'వాలీబాల్' ఆటను కనుగొన్నాడు.

**ఫిబ్రవరి 9**

➤ క్రీ.శ.1929లో జె.ఆర్.డి.టాటాకు పైలెట్ లైసెన్స్ లభించింది. ఆ లైసెన్స్ పొందిన మొదటి భారతీయుడాయన

**ఫిబ్రవరి 10**

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు సత్యం తెలుసుకోండి

ఈ లోకంలో సత్యం అంటే విలువైనది ఏదీ లేదు, సత్యం కంటే అందమైన మాట లేదు. ఈ భూమి మీద వున్న ఏదేశంలో అయినా, ఏ రాష్ట్రంలో అయినా, ఏ స్థలంలో అయినా సత్యం సత్యమే.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహనీయుడు అబ్రహామ్ లింకన్ ఒకనితో వాదిస్తూ నేను చనిపోతాను. నా పేరు మరచిపోతారు. గాని "నేను ప్రయాసపడ్డున్న సూత్రాలు నిలిచివుంటాయి" అని చెప్పారు. కాలం మారినా తరాలు మారినా, యుగాలు మారినా సత్యం మాత్రం మారదు. అది చాలా శక్తివంతమైనది. తస్యం కనుమరుగౌతున్న రోజుల్లో మనం వున్నాం. ఎటుచూసినా అసత్యం, అజ్ఞానం, సత్యం తెలియక, మనుషులు ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారు. దూరంగా వున్న కొండ నునుపు అన్నట్టు దూరం నుంచి సత్యం అనుకుని దగ్గరకెళ్ళాక అసత్యంగా కనబడుతోంది. చదువులో, వ్యాపారంలో, కుటుంబంలో, ముఖ్యంగా మన జీవితంలో సత్యవంతులుగా బ్రతకడం ఎలా? అసలు ఇది సాధ్యమేనా? అవును ఇది సాధ్యమే!

బైబిల్‌లో "దేవుని వాక్యమే సత్యము అని రాసి వుంది. (యోహాను 17:17) అవును ఇది నిజం. యేసు ప్రభువు మాటలు నిత్యసత్యాలు అవి మారనివి. మనుష్యుల్ని మార్చేవి కూడా. యేసుప్రభువు మాటలు అబద్ధాలు, అసత్యాలు అని ఎవ్వరూ అనరు, అనలేరు. అవి జ్ఞానం లేనివారికి జ్ఞానాన్ని ఇస్తాయి. శాంతి సమాధానాలు లేనివారికీ శాంతిని ప్రసాదిస్తాయి. బ్రతుకు బాటలో వెలుగునిస్తాయి.

సత్యం మిమ్మల్ని స్వతంత్రుల్నిగా చేస్తుంది అని బైబిలు గ్రంథం చెబుతుంది. సత్యం తెలుసుకుంటే మనం స్వతంత్రులము అవుతాం. మన జీవితం మారుతుంది. అసలు సత్యం అంటే ఏమిటి? అది ఎక్కడ దొరుకుతుంది? అని ఎంతోమంది విశ్వ ప్రయత్నాలు చేశారు, చేస్తున్నారు కూడా. గాని సత్యంగూర్చి వివరంగా 2000 సం॥ పూర్వమే యేసుప్రభువు చేసిన బోధలు, ఆయన జీవిత విశేషాలు వున్న క్రొత్త నిబంధన అనే బైబిలు పుస్తకాన్ని చదవండి. జీవిత విధానాన్ని తెలుసుకోండి. మాకు వ్రాయండి. ఆ పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008
ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు,
ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

**ఫోన్ : 0891-6002999**

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/ పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

# అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

## సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి. ఫోన్ : 0891-6002999




## దళిత క్రైస్తవులారా..!

### మీ పయనమెటు?!

బ్రదర్ ప్రభాకర్ విశ్లేషణాత్మక సంచలన రచన
'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం! రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...
చదవండి.. బైబిల్‌తో సరిపోల్చండి... అనేకులతో పంచుకోండి.

## వీరూ దుర్బోధకులేనా...
## ... పరిచర్యా మోసకరమేనా?!

**రాష్ట్రంలో ప్రముఖులుగా ఛలామణి అవుతున్న వారు ఇందున్నారా?!**

### ఆశ్చర్యపోవుట మీ వంతు.. వివరించి నిరూపించుట మా వంతు!

'క్రైస్తవనాడు'.. క్రైస్తవ పేపర్లలో ఓ నూతనాధ్యాయానికి నాంది పలికింది. సంచలనాత్మక రచనలకు వేదికైంది.. ప్రతి రచన దుర్బోధకుల, మోసగాళ్ల నోల్లు మూయించింది.. అట్టి ఘనమైన రచనలు చేసే కుటుంబం గల ఎడిటర్ ఉన్న తొలి పేపరు 'క్రైస్తవనాడు' అన్న పేరు తెచ్చుకుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

## అధికారముల పిచ్చిలో క్రైస్తవులు!

యేసుక్రీస్తును అనుసరించు వారే క్రైస్తవులు. వారిలో ఎవరైనా నేను గొప్పంటే కాదు నేనే గొప్ప అనుకున్నవారు దౌర్భాగ్యులే గాని క్రైస్తవులుకారు. యేసుని వెంబడించే ఆనాడున్న శిష్యుల్లోనే నేనే గొప్పన్న భేదాలు తలెత్తినట్లు బైబిల్లో చూడగలం. వెంటనే మన ప్రభువైన యేసు వారి పాదాలు కడిగినట్లు చూడగలం. వారికి పూజార్హుడైన ఆయనే వారి పాదాలు కడిగి వారిని తన తగ్గింపుతో సిగ్గుపరచారు. ఎందుకలా చేశారో గ్రహించాలి. వారు ఆయనకు శిష్యులు. ఆ లెక్కన చూస్తే శిష్యులెంతగా తగ్గించుకోవాలి? ఆలోచించండి. దేవుడా సందర్భాన్ని వారికి దృష్టాంతముగా సంభవింపజేసి మనకు బుద్ధి కలుగుటకై బైబిల్లో వ్రాయించారు. తద్వారా మనకో పాఠం నేర్పారు. ఇప్పుడు చెప్పండి. క్రైస్తవులకు లోకస్థులవలే పదవీకాంక్షలుండొచ్చా? ఉంటే అట్టి వారిని ఏమనాలో మీకీపాటికే అవగతమైయ్యుంటుందనే నా నమ్మిక. ప్రెసిడింట్ అంటే అధ్యక్షుడని తెలుగులో అర్థం. ఎవడైనా అధ్యక్ష పదవిని ఆపేక్షిస్తే మంచిదనే దేవుడన్నారు! ఎందుకూ? ఎందుకంటే సమాజంలో మంచిగా జీవిస్తూ దైవానుకూలమైన జీవితం కలిగుంటారని! నమ్మబుద్ధి కావట్లేదా? నమ్మాలి మరి! అధ్యక్షుడనే వారికి ఉండాల్సిన అర్హతలు బైబిల్లో ఎంచక్కా వ్రాయించారు దేవుడు. ఆయా అర్హతలున్న వారెవరైనా అధ్యక్షునిగా ఉండొచ్చు. అవి లేకుండా లోకంలో ఆధిక్యత వస్తుందేమోనన్న భ్రమతో ఆయా పదవుల కోసం వెంపర్లాడే ప్రతి వారూ దుష్టుని సంబంధులే. దైవ సంబంధులు కానేరరు. క్రీస్తు శిష్యులసలే కారు.

పనికి మాలిన పేర్లతో సంస్థలను రిజిస్ట్రేషన్లు చేసుకొని అధికారాలు ఉన్నాయనుకుని భ్రమలో జీవించు వారెందర్నో లోకంలో చూడగలం. వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్న పేర్లకు తగ్గట్టుగానైనా కనీస సేవలు చేయరు. అట్టి వారంతా భ్రమపరచు ఆత్మకు దాసులు. అలాంటివారసలు క్రైస్తవులనదగరంటారు బైబిల్ వాక్య సారాంశమెరిగినవారు. 'క్రైస్తవనాడు' ను అభిమానించి దేవుని వాక్యపులోతులను ఎరుగుతున్న వారందరూ దైవాత్మకు దాసులు కావాలి. తద్వారానే క్రీస్తుకు దాసులవగలరు. క్రైస్తవులకు అధికారాలను అవసరాన్ని బట్టి దేవుడే దయచేస్తారు. అందెట్టి సందేహము వలదు. సొంతంగా ప్రయాసతో పనికిమాలిన గుర్తింపులేని, మహిమలేని సంస్థలను స్థాపించి తగుదునమ్మాయని తిరిగే వారు కించపరచబడకమానరు. దేవుడిచ్చు వాటికై ఆశించండి. అప్పుడు ఆయనే మనల్ని అందరిచే గౌరవంపొందేట్లు చేస్తారు. అంతేగాని ఏదో నలుగుర్ని.. అందునా పనికి మాలిన వారిని, సాక్ష్యం లేని వారిని పోగేసుకొని దర్పం వెలిబుచ్చుట క్రైస్తవులకు తగదు. అధికారములు దేవుని వలన నియమింపబడియున్నవన్నది బైబిల్ భరోసా. ఆ భరోసానే మనకు ఆదరణగా ఉండాలి. పనికి మాలిన, గుర్తింపున్న, గుర్తింపులేని ఎన్ని సంస్థల్లో ఉన్నా అవి 'లోకానికి' సంబంధించినవే! అలా ఎన్ని సంస్థల్లోనైనా ఓ పెద్దనని అనుకొంటే అది ఆఖరుకి నిన్ను దేవునిలో పతనానికే తీసుకెళ్తుందని గ్రహించాలి. 'దేవుని సేవంటే సంస్థల్లో పెద్దరికం కాదు. మన ఇంటివారికి, ప్రక్కింటి వారికి, హితులకు అవకాశమున్నంతలో అనేకులకు క్రీస్తు జనన మరణ పున:రుత్థానాలను బయల్పరచుట. అందుకు తగ్గ జీవితం ఈ లోకంలో మనం జీవించుట'. క్రీస్తునిబట్టి మన జీవితం, మన భార్యాపిల్లల ప్రవర్తనా ఇతురులకు మహిమకరంగా ఉండాలి. అది అనేకుల్లో చర్చలకు కారణమవ్వాలి. దేవుడు మమ్మును అట్టి విధంగా జీవింపజేస్తూ బలపరుస్తున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ..

*- బ్రదర్ వైకెయార్*

**సిద్ధపాటు**

## 'ప్రపంచ ప్రార్థనా దినం'



బిషప్ ఎం.ఎ.పాల్ | ఎం.మోహనరావు | ఆర్.మోహనరావు | నక్కా కృపారావు | విన్సెంట్ జకర్యా | పాస్టర్ అనిల్ పాల్

విశాఖలో మే నెల 'ప్రపంచ ప్రార్థనా దినం' జరపనున్నారు. అందుకు సంబంధించి క్రైస్తవనాయకులు జనవరి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. బిషప్ ఎం.ఎ.పాల్, ఎం.మోహనరావు, పాస్టర్లు ఆర్.మోహనరావు, విల్సన్ బాబు, నక్కా కృపారావు, విన్సెంట్ జకర్యా, మాదే విజయ కుమార్, తదితరులు సంబంధిత చర్యలు జరుపుతున్నారు. విశాఖ ప్రాంత సంఘాల్లో నిర్వర్తిస్తున్నారు. గతేడాది గాజువాక ప్రాంతంలో జరిగింది. ఈ యేడాది పలు ప్రాంతాల్లో ఆయా నాయకుల ఆధ్వర్యంలో జరపాలని తొలుత నిర్ణయించారు. బిషప్ ఎం.ఎ.పాల్ కుమారుడైన పాస్టర్ అనిల్ పాల్ దాన్ని విభేధించారు. అందరూ ఏకమై ఒకే ఒక చోట జరిపితేనే 'ప్రపంచ ప్రార్థనా దినం' ఆశీర్వాదకరంగా ఉంటుందన్నారు. సంవత్సరానికి ఒక రోజు అందరూ ఒకే చోట కూడుటకు కుదరదనుట మంచిది కాదన్నారు. ఎవరికి వారే ఆయా ప్రాంతాల్లో గతంలో జరిపారు. ఇకపై అలా సాగుట ఐక్యతను సూచిందన్నారు పాస్టర్ అనిల్ పాల్. ఈ మాటలను పాస్టర్ విల్సన్ బాబు తన మాటల్లో ముందే వ్యక్త పర్చారు. అందరూ దీన్ని ఆమోదించి ఒకే చోట జరుపుటకు నిశ్చయించారు. స్థలము తదితర విషయాలపై చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి.

**వాక్యమెరుగని, సంఘంలో మంచి సాక్ష్యం లేనివారు క్రైస్తవులే కారు. కాలేరు!**

## నాయకులెట్లవగలరు?

**❑ అసోసియేషన్లు బెదిరించడానికా లేక అక్కరగల వారికి సహకరించేందుకా?**

**❑ మాదిరికర జీవితాలు లేని వారు ఇతరులను ప్రశ్నించలేరు!**

రాష్ట్రవ్యాప్తంగానున్న ప్రముఖ క్రైస్తవులను కోర్టులకీడుస్తామంటూ లాయర్ నోటీసులిస్తున్న వైనం రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదవండి. ఆ నోటీసులకు భయపడే వారి దగ్గర డబ్బు దండుకొని తమ పబ్బం గడుపుకోవాలన్నదే వారి ఉద్దేశమంటున్న వారెందరో! 'అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి' అని బైబిల్లో ఉన్నట్లు వారికి తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు అనేకులు ఏకమయ్యారు.**"అక్రమార్కులపై 'క్రైస్తవనాడు' 'సత్యా'గ్రహం"** పేరట మా దృష్టికొచ్చిన ఆయా సంగతులను, ఆయా వ్యక్తుల జీవితాలను బట్టబయలు చేయ సంకల్పించాం. చదవండి... అలాగే వారిని గూర్చి మీకు తెలిసిన నిజాలను మాకు తెలపండి. 'సంఘానికి' చీథ పురుగుల్లా దాపరించిన వారని ఉపేక్షించక అందరికీ తెలిసేట్లు చేయండి.

***క్రైస్తవులంటే*** : కుటుంబ సాక్ష్యంతో అనేకులకు మాదిరికర జీవితాలతో సమాజానికి మేలు చేసేవారు. అంతేగాని సంఘంలో చీథ పురుగులను పెంచి పోషించేవారు కాదని ఎలుగెత్తి చాటుదాం అన్న అనేకుల కోరికను నిజం చేద్దాం.

**కొసమెరుపు :** 'క్రైస్తవనాడు'కు ఓ లాయరు నోటీసు అందింది. దానిపై చట్టబద్ధంగానే స్పందిస్తాం..ఎదుర్కొంటాం.తద్వారా నిజానిజాలేంటో క్రైస్తవ సమాజానికి తేటతెల్లం చేస్తాం.

# అభిషేక, స్వస్థత సువార్త సభలు

## ఉజ్జీవం...



పాస్టర్ ప్రవీణ్



సిస్టర్ షారోన్



***విశాఖ, ఫిబ్రవరి 4-7 :*** స్థానిక ఎయు ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో అభిషేక స్వస్థత సువార్త సభలు 'ఉజ్జీవం' పేరిట జరిగాయి. అదిలాబాద్ ప్రాంత సేవకులు పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ దంపతులు ప్రసంగీకులుగా వచ్చారు. స్థానికంగా ఉన్న పాస్టర్ తిమోతీ, మరికొందరు కలసి సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సభల్లోనే సేవకులకు సంబంధించిన ఎల్‌సిడిని ప్రారంభించారు. దీని ఖరీదు 20 లక్షల రూపాయలకు పైబడే ఉంటుందని తెలుస్తోంది. విశాఖలో ప్రముఖులు వేదికనలంకరించిన వారిలో ఉన్నారు. స్వస్థతలు తదితర విషయాలపై చాలా చర్చలే జరిగాయి. గతంలో విశాఖలోనే జరిగిన దానిపై పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ దంపతులు గలిబిలికి లోనైయ్యారు. చర్చలూ జరిగాయి. నాలుగు రోజుల సభలు రకరకాలుగా వాక్య విశ్లేషణలు, స్వస్థతా సంబంధ విషయాలపై చర్చలకు వేదికయ్యాయి. వాటిపై తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో సంపూర్ణ వివరణ ఇస్తుంది. బైబిలు ప్రకారం ప్రతీదాన్ని 'క్రైస్తవనాడు' విశ్లేశించి వివరిస్తుంది. అందుకు సంబంధించిన వారందరి వాదనా, వారి వాక్యానుసార ప్రవర్తనా వివరిస్తుంది. చదివిన వారందరు బైబిల్లో బయల్పరచినట్లు జీవించేందుకు అది దోహదపడుతుందన్న విశ్వాసులెందరో నాడు జరిగిన వాటిపై తమ అభిప్రాయాలను 'క్రైస్తవనాడు'కు తెలిపారు.

**కొసమెరుపు :** పాస్టర్ ప్రవీణ్ చివరి రోజున ముగింపులో విశాఖలో జరగబోయే తదుపరి క్రైస్తవ సభలు, బోధకులను గురించి ప్రకటించారు. అందు దైవజనులు గుళ్లపల్లి మోజెస్ చౌదరిని గురించి చెబుతూ నాబోటి బోధకులకు ఆయన తండ్రి వంటి వారు అన్నారు. అలాగే డా.పి.జె.స్టీఫెన్ పాల్‌ను గురించైతే ఇక్కడినుంచే అంతర్జాతీయ స్థాయి కెదిగిన నాయకుడు. ఆయన మీ ప్రాంతం వారగుట ఎంతో ఆశీర్వాదకరం అన్నారు. ఆయన ఇతరుల సభలు జరిగే సమయాలేగాక వారిని గురించి కూడా చెప్పుట ఎంతో మంచి పరిణామమని విశ్వాసులు, నాయకులు భావించారు. అందరూ అదే ఒరవడిని సాగిస్తే సంఘానికి మేలని నాడు పాస్టర్లు, విశ్వాసులూ భావించారు.




Visakha Valley Bible College

## 1st Graduation Exercises of Master Class

ఫొటోలు

**ఫిబ్రవరి 1, విశాఖ :** గాజువాక సమతానగర్‌లో విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజిలో గ్రాద్యుయేషన్ పట్టాల ప్రధానోత్సవం జరిగింది. బిక్కవోలు స్కిన్నర్స్ గార్డెన్ మరియు క్రీస్తు సంఘం డైరెక్టర్ ముప్పిడి సామ్యూల్ రాజు మరియు వారి కుమారులు బ్రదర్ జాన్‌డీన్, బ్రదర్ విజయకుమార్ మరియు అల్లుడు జి.వంశీ భూషణం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



డిగ్రీలు తీసుకున్నవారితో క్రీస్తు సంఘ మిషనరీలు




క్రీస్తు సంఘ మిషనరీలను సన్మానిస్తున్న డైరెక్టర్ కుటుంబం మరియు పట్టాలు పుచ్చుకున్నవారు




డైరెక్టర్ సామ్యూల్‌రాజు మరియు మిషనరీలు



బ్రదర్ విజయకుమార్ మరియు మిషనరీలు



బ్రదర్ జి. వంశీ భూషణం మరియు మిషనరీలు



ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెబుతున్న బ్రదర్ జాన్‌డీన్



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*